GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- అక్టోబర్ 26-2025 పేజీలు : 4



## కేకే కుమారుని వివాహ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా,అక్టోబర్ 25,ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వాస్తవ్యులు కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో ముస్తాబాద్ మండల నాయకులు మహిళలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం హైదరాబాద్ ఆనంద కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు వనిత ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, స్వప్న, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి ముందే

# డివైడర్‌ను ఢీకొన్న బైక్





### -బస్సు ప్రమాదంపై దర్యాప్తు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విక్రాంత్

**టీ మీడియా , అక్టోబర్ 25,కర్నూలు :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదం మిస్టరీపై పోలీసులు క్లారిటీ ఇచ్చారు. మొదట బస్సు తప్పిదం అనుకున్న ఘటన వెనుక బైక్ స్కిడ్ అవడం ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు వివరాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు.

**ఘటన వివరాలు**

శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బైక్ నడుపుతున్న వ్యక్తి శివశంకర్ (కర్నూలు ప్రజానగర్ వాసి), అతని వెనుక కూర్చున్న స్నేహితుడు ఎర్రిస్వామి (తుగ్గలి మండలం వాసి) ఇద్దరూ కలిసి ప్రయాణిస్తున్నారు. అర్ధరాత్రి తర్వాత వీరు లక్ష్మీపురం గ్రామం నుంచి బయలుదేరి తుగ్గలి వైపు వెళు‌తున్నారు. ఎర్రిస్వామిని వదిలి తిరిగి కర్నూలుకు వెళ్లాలనే ఉద్దేశంతో ప్రయాణం కొనసాగించారు. మార్గమధ్యలో కియా షోరూం దగ్గర ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ఆగి, రాత్రి 2.24 గంటలకు రూ.300 విలువైన పెట్రోల్ నింపుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. ఆ తర్వాత బైక్?పై చిన్నటేకూరు దిశగా వెళ్లారు.బస్సు కార్గోలో 250 మొబైల్ ఫోన్లు బుక్ చేశారు. ఎఫ్ఎస్ఎల్ నుంచి నివేదిక వచ్చాక ఫోన్ల రవాణాపై స్పష్టత వస్తుంది. బస్సు కంపెనీ ప్రతినిధులూ వచ్చారు, త్వరలో నివేదిక ఇస్తారు. రవాణాశాఖ అధికారులు కూడా త్వరలో నివేదిక ఇస్తారు. కొద్ది దూరం వెళ్లగానే బైక్ రోడ్డుపై స్కిడ్ అయి, డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న ఎర్రిస్వామి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన తర్వాత ఎర్రిస్వామి శివశంకర్ వద్దకు వెళ్లి, ఆయన శ్వాసను చూసి చనిపోయాడని నిర్ధారించాడు. తరువాత రోడ్డుపై పడివున్న బైక్‌ను పక్కకు తీసేందుకు ప్రయత్నించే సమయంలో, ఎదురుగా వస్తున్న బస్సు బైక్‌ను ఢీకొట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఆ సమయంలో ఎర్రిస్వామి భయంతో అక్కడి నుంచి పారిపోయి తన సొంత గ్రామమైన తుగ్గలికి వెళ్లిపోయాడు.ఈ ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఆధారాలు, పెట్రోల్ బంక్ వద్ద ఉన్న రికార్డులతో పాటు ఎర్రిస్వామిని విచారించిన తరువాత బైక్ ముందే డివైడర్‌ను ఢీకొట్టినట్లు తేలింది. ఎర్రిస్వామి తెలిపిన ప్రకారం, బైక్ స్కిడ్ అయ్యి శివశంకర్ రోడ్డుపై పడిపోయాడని స్పష్టం అవుతోంది. అయితే కావేరీ బస్సుకు ముందు మరో 2 బస్సులు బైక్‌ను తప్పించుకుని వెళ్లాయని ఎస్పీ తెలిపారు.



**బస్సు పాత్రపై స్పష్టత**

పోలీసుల తాజా ప్రకటనతో బస్సు బైక్?పై వెళ్తున్న వారిని ఢీ కొట్టలేదని స్పష్టం అయింది. అప్పటికే రోడ్డుపై పడివున్న బైక్‌ను బస్సు ఢీకొట్టింది. ఢీకొట్టిన మంటలు చెలరేగాయి.

మిగతా 3లో

## ఉమర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్

### -సీపీ సజ్జనార్



**టీ మీడియా , అక్టోబర్ 25,హైదరాబాద్:** హైదరాబాద్ పోలీసులకు ఉమర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని చెప్పారు.చాదర్‌ఘాట్ కాల్పుల ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. విక్టోరియా గ్రౌండ్‌లో కాల్పులు జరిగిన ప్రాంతాన్ని శనివారం సాయంత్రం సజ్జనార్ పరిశీలించారు. అనంతరం ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.కాలాపత్తర్ రౌడీషీటర్ ఉమర్ సెల్‌ఫోన్ చోరీకి యత్నించాడని సజ్జనార్ తెలిపారు. పట్టుకునే సమయంలో పోలీసులపై దాడికి యత్నించాడని పేర్కొన్నారు. పరిస్థితి చేయి జారకుండా ఉండాలని డీసీపీ చైతన్య కాల్పులు జరిపారని తెలిపారు. ఈ ఘటనలో ఒక దొంగ పరారయ్యాడని.. మరో దొంగ ఉమర్ పట్టుబడ్డాడని చెప్పారు. ఉమర్‌పై గతంలో 25 కేసులు ఉన్నాయని తెలిపారు. అతనిపై రౌడీషీట్ కూడా ఉందని పేర్కొన్నారు.కాగా హైదరాబాద్ సీపీ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం చైతన్య తిరిగి తన కార్యాలయానికి వస్తున్నారు. చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్దకు రాగానే ఓ ఇద్దరు దొంగలు సెల్‌ఫోన్లను చోరీ చేసి పారిపోతున్నారు. ఆ సెల్‌ఫోన్ స్నాచర్స్‌ను గమనించిన డీసీపీ చైతన్య తన గన్‌మెన్‌ను అప్రమత్తం చేశారు. డీసీపీ, గన్‌మెన్ కలిసి ఆ ఇద్దరు దొంగలను పట్టుకునేందుకు యత్నించారు.ఈ క్రమంలో దొంగలు.. డీసీపీపై కత్తితో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దొంగలను గన్‌మెన్ అడ్డుకునేందుకు యత్నించాడు. కానీ తోపులాటలో గన్‌మెన్ కింద పడిపోయాడు. దీంతో అప్రమత్తమైన డీసీపీ చైతన్య.. గన్‌మెన్ వద్ద ఉన్న వెపన్‌ను తీసుకుని దొంగలపై మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఇద్దరిలో ఒక దొంగకు తీవ్ర గాయాలయ్యాయి. దొంగకు ఛాతి, వెన్ను భాగంలో గాయాలు కావడంతో బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

## రూ.2 లక్షలు లంచం

### ఏసీబీకి పట్టుబడ్డ కోపరేటివ్ జిల్లా అధికారి

**టి మీడియా, అక్టోబర్ 25,మంచిర్యాల బ్యూరో :** మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు పెట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్టణంలోని తన నివాసం వద్ద రూ.2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.ఏసీబీ ఆదిలాబాద్ ఏఎస్పీ మధుతెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ సహకార జిల్లా ఇన్‌చార్జి అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడ పని చేస్తున్న ఓ ఉద్యోగి గత సంవత్సరం నవంబర్‌లో సస్పెండ్ కు గురయ్యాడు. సదరు ఉద్యోగికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు, సస్పెండ్ ఎత్తి వేయడం విషయంలో రూ.7 లక్షలను లంచంగా డిమాండ్ చేశాడు.మొదటి విడతగా రూ. 2 లక్షల ఇచ్చే క్రమంలో ఏసీబీ అధికారులు శనివారం ఉదయం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి వారు చేయవలసిన పనులకు లంచం డిమాండ్ చేస్తే 1064 కు, 9154388963 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోరారు.



# ‘మొంథా’ తుపాను వస్తోంది

### అప్రమత్తంగా ఉండండి

### -టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు -

**టీ మీడియా , అక్టోబర్ 25, అమరావతి బ్యూరో :** రాష్ట్రానికి ‘మొంథా’ తుపాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ‘మొంథా’ తుపాను రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో ‘మొంథా’ తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు**

శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుపాను రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు.

మిగతా 3లో






## హైదరాబాద్‌లో

# మరో ప్రమాదం..

### గుంటూరు వెళ్తుండగా బోల్తా

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో :** వరుస బస్సు ప్రమాదాలు వణికిస్తున్నాయి.. కర్నూలు బస్సు ప్రమాదం మరువకముందే.. వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలు హడలెత్తిస్తున్నాయి.. తాజాగా.. మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ప్రమాదం ఒక్కసారిగా షాక్ కు గురిచేసింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ ర్ ర్ పై ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. బస్సులో 15 మంది ప్రయాణికులున్నారు. పలువురు ప్రయాణికులకు గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. న్యూగో ఎలక్ట్రిక్ బస్సు మియాపూర్ నుంచి గుంటూరు వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది. పెద్ద అంబర్‌పేట్ దగ్గర బోల్తాపడిన న్యూగో ఎలక్ట్రిక్ బస్సు బోల్తపడింది..ఓఆర్ఆర్ పెద్ద అంబర్ పెట్ దిగుతున్న సమయం కో రైలింగ్ కి బస్సు తాకడం వల్ల ప్రమాదం జరిగిందని.. రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఎవరికి ప్రాణాపాయం జరగలేదన్నారు. నలుగురికి చిన్న చిన్న గాయాలు అయ్యాయన్నారు.కాగా.. కర్నూలులో జరిగిన వీకావేరి బస్సు ప్రమాదంలో 20 మంది మరణించిన విషయం తెలిసిందే.. ఈ ఘటన అనంతరం కూడా 24 గంటల్లో వరుస ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది.. బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తుండగా శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జీపీ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులంతా గాఢలో నిద్రలో ఉన్నారు. ముందున్న వాహనాన్ని తప్పించబోయి లారీని ఢీకొట్టింది.. బెంగళూరు నుంచి వస్తున్న బస్సు జడ్చర్ల దాటాక జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ లో మరో ప్రమాదం చోటుచేసుకోవడం కలకలం రేపింది.

## సంకల్పానికి ప్రభుత్వం చేయూత



3లో

## పేలిన వందల ఫోన్లు



3లో

# 20 రోడ్లను మంజూరు చేసిన ప్రభుత్వం

### -ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

**టీ మీడియా, అక్టోబర్ 25, జడ్చర్ల** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో తొలి విడతగా 20 రోడ్లపనులను ప్రభుత్వం మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ రోడ్లను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. హ్యామ్ రోడ్ల పనులను చేపట్టడానికి తొలివిడతగా సర్కిల్ కు రూ.421 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రోడ్లు పంచాయితీరాజ్ శాఖ ద్వారా మంజూరు కాగా ఆర్ అండ్ బీ నుంచి కూడా మరిన్ని రోడ్లుమంజూరుకానున్నాయని వివరించారు.రాష్ట్రంలో అభివృద్ధి చేయాల్సిన రోడ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం నియోజకవర్గంలో 20 రోడ్లను హైబ్రీడ్ యాన్యుటీమోడల్ (హ్యామ్) పథకంలో భాగంగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసిందని శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. హ్యామ్ పథకంలో భాగంగా కొత్త రోడ్ల ఫార్మేషన్, సీసీ రోడ్లు, బీటీ రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. హ్యామ్ తొలి విడతలో భాగంగా ప్రస్తుతం నవాబుపేట మండలంలో 3, బాలానగర్ మండలంలో 4, రాజాపూర్ మండలంలో 4, జడ్చర్ల మండలంలో 4, మిడ్జిల్ మండలంలో 3, ఊర్కొండ మండలంలో 2 రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పారు. నవాబుపేట మండల పరిధిలో నవాబుపేట నుంచి లింగంపల్లి మీదుగా బాలానగర్ వెళ్లే రోడ్డు, రుద్రారం నుంచి కూచూరు మీదుగా మల్ రెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు, నవాబుపేట నుంచి పోమాల్ మీదుగా కేశవరావుపల్లి కి వెళ్లే రోడ్డు నిర్మాణపనులు మంజూరు అయ్యాయని తెలిపారు.బాలానగర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్ నుంచి నేలబండతాండా, హేమాజీపూర్ మీదుగా బిల్డింగ్ తాండ వరకూ వెళ్లే రోడ్డు, జడ్పీ రోడ్ నుంచి బోడజంగంపేట్ మీదుగా అగ్రహారం పొట్లపల్లికి వెళ్లే రోడ్డు, బాలానగర్ నుంచి నందారం మీదుగా మోతీఘనపూర్ వెళ్లే రోడ్డు, బూర్గుల నుంచి లింగారం వెళ్లే 8 రోడ్లు ఈ పథకంలో ఎంపిక అయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. రాజాపూర్ మండలంలో 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి మల్రిబాయి తాండాకు వెళ్లే రోడ్డు, ఈద్గానిపల్లి జడ్పీ రోడ్డు నుంచి నాన్ చెరువు తాండా మీదుగా తిరుమలగిరి రోడ్ వరకూ వెళ్లే రోడ్డు, జాతీయ రహదారి నుంచి ముద్దిరెడ్డిపల్లి మీదుగా నందారం వరకూ వెళ్లే రోడ్డు, కుచ్చర్కల్ నుంచి ఖానాపూర్ వెళ్లే రోడ్డు నిర్మాణాలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి క్రాస్ రోడ్ నుంచి ఈర్లపల్లికి వెళ్లే రోడ్డు, అల్వాన్ పల్లి నుంచి తంగెళ్లపల్లి మీదుగా నస్రుల్లాబాద్ కు వెళ్లే రోడ్డు, బాదేపల్లి నుంచి బూర్గుపల్లి మీదుగా పెద్దతాండా వరకూ వెళ్లే రోడ్డు, మహబూబ్ నగర్ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి శివాలయం మీదుగా మంగలికుంట తాండాకు వెళ్లే రోడ్లు హ్యామ్ లో మంజూరు అయ్యాయని వివరించారు.మిడ్జిల్ మండలంలో రాణిపేట్ నుంచి దొన్నూరు సింగందొడ్డి మీదుగా తొమ్మిదిరేకుల జడ్పీ రోడ్ వరకూ వెళ్లే రోడ్డు, వాడ్యాల నుంచి వేముల మీదుగా వెల్జాల్ కు వెళ్లే రోడ్డు, వేముల నుంచి మసిగుండ్లపల్లి మీదుగా చెన్నంపల్లి వరకూ వెళ్లే రోడ్లు మంజూరు అయ్యాయని చెప్పారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లి నుంచి రామిరెడ్డిపల్లి, బొమ్మరాసిపల్లి, జగబోయిన్ పల్లి మీదుగా వెల్జాల వరకూ వెళ్లే రోడ్డు, మాదారం నుంచి గుడిగానిపల్లి మీదుగా మల్లాపూర్ క్రాస్ రోడ్డు వరకూ వెళ్లే రోడ్లు కూడా హ్యామ్ పథకంలో ఎంపికయ్యాయని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హ్యామ్ రోడ్లలో రెండో విడతలోనూ, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టే హ్యామ్ రోడ్లలోనూ జడ్చర్ల నియోజకవర్గానికి మరిన్ని రోడ్ల నిర్మాణాలు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.



## అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న

**- డిసిపి కరుణాకర్**




**టీ మీడియా,అక్టోబర్ 25,సుల్తానాబాద్:** ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేయడం ద్వారా ప్రాణదాతలు అవుతారని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కు అపూర్వ స్పందన లభించింది, ఈ శిబిరంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి, సుల్తానాబాద్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది తోపాటు యువత పాల్గొని పెద్ద ఎత్తున రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తాన్ని దానం చేస్తే ఆపద సమయంలో ఆదుకొని మరొకరి ప్రాణం కాపాడిన వారు అవుతారని అన్నారు.యువత సన్మార్గంలో ప్రయాణించి శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఏలాంటి ప్రమాదాలు సంభవించవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని, పోలీసులకు ప్రజలకు మధ్య సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా సమాజం శాంతి మార్గంలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించడంలో అనేకమంది పోలీసులు అమరులయ్యారని వారి స్మారకార్థం వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరుల కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐ లు సుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్ , రమేష్, సన్నత్ కుమార్, మధుకర్, రెడ్ క్రాస్ పెద్దపెల్లి జిల్లా డిస్ట్రిక్ట్ చైర్మన్ కావేటి రాజుగోపాల్, లయన్స్ క్లబ్ ప్రతినిధి వలస నీలయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ తోపాటు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో పాటు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు, రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సభను బహిష్కరించిన ప్రజలు



**టీ మీడియా,అక్టోబర్ 25,మనోహరాబాద్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ గ్రామ పంచాయతీలో శనివారం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ గ్రామస్తులు ఈ గ్రామ సభను బహిష్కరించారు. మనోహరాబాద్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని ముందుగా పరిష్కరించాలని సెక్రటరీతో వాదించారు. ముఖ్యంగా అక్కడక్కడ వీధి దీపాలు లేకపోవడం, కాలనీలలో ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోవడం, దోమల, ఈగల నివారణ మందులు పిచికారి చేయకపోవడం ఇలా అనేక సమస్యలు నెలకొన్నాయని గ్రామస్తులు పలుమార్లు గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన బేఖాతర్ చేస్తూ పనులు చేయకపోవడంతో గ్రామస్తులు గ్రామ సభను బహిష్కరించారు.ముఖ్యంగా గ్రామ అధికారి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించడం పనుల జాప్యం చేయడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. నూతన ఇండ్ల నిర్మాణంలో ఎన్ఓసి విషయంలో మొండి వైఖరి చూపిస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. ఇందులో ఇందులో మాజీ ఎంపీటీసీ లతవెంకట్ గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్లు జావేద్ పాషా, వెంకట్ రెడ్డి, కులసంఘాల పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.



## పల్లెబాట పట్టిన విద్యుత్ అధికారులు

**టీ మీడియా,అక్టోబర్ 25,చేగుంట:**
వివిధ గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు "పల్లెబాట" కార్యక్రమాన్ని చేగుంట ఏఈ సంపత్ కుమార్ చందాయిపెట్ గ్రామంలో చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద సమస్యలు, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్లను, తొలగించడం వంటి పనులను చేపడతారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో ఎస్ఈ సంపత్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడతూ పల్లెబాట కార్యక్రమం గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, చేపట్టే పనులు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఉన్న సమస్యలను సరిచేయడం, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించడం, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచడం దీని ఒక్క లక్ష్మమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు,లైన్ మెన్ అంజగౌడ్, ఆపరేటర్ లాలు, గ్రామస్తులు ఎర్రగోళ్ళ సతయ్యా, ఎర్రగోళ్ళ యాదయ్య, అవుబోతు రమేష్, అవుబోతు పోచయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం..

### ఏడుపాయల వరద నష్టానికి రూ.1.50 కోట్లు



**టీ మీడియా,అక్టోబర్ 25,పాపన్నపేట :** 6 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని లక్ష్మీ నగర్ లో శనివారం జరిగిన రాధా కిషన్ దశదినకర్మ కార్యక్రమానికి విచ్చేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. రామతీర్థం గ్రామానికి చెందిన కన్నె బోయిన గంగారం 6 నెలల క్రితం రాంపూర్ సమీపంలోని హనుమాన్ బండల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు భార్య నాగమణి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం కాగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే రోహిత్ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, గోవింద నాయక్, నరేందర్ గౌడ్, మల్లప్ప, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**ఏడుపాయల వరద నష్టానికి రూ.1.50 కోట్లు మంజూరు చేయండి**

ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం మంజీరా వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, మరమ్మత్తులకు రూ. 1.50 కోట్లు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే రోహిత్ పేర్కొన్నారు. ఏడుపాయల వనదుర్గామాత ఆలయం రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని, వనదుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు పెద్దఎత్తున తరలి వస్తుంటారని, భక్తుల తాకిడికి తగ్గట్టుగా వెంటనే మరమ్మత్తులు చేసి భక్తుల ఇబ్బందులు తీర్చాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

## ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి

**-అఖిల భారత రైతు సమైక్య**



**టీ మీడియా,అక్టోబర్ 25,వరంగల్:** యాసంగి రైతుల వరి ధాన్యం బోనస్ డబ్బులను తక్షణమే రైతులకు అందించాలని అఖిల భారత రైతు సమైక్య రాష్ట్ర కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం మొక్కజొన్న, వరి, పత్తి పంటలకు కనీస మద్దతు ధర అమలు చేయాలనీ రైతులతో కలిసి వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ... ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యి మూడు నెలలు కావస్తున్నప్పటికీ, ముందస్తు వ్యవసాయ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత యాసంగి సీజన్లో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేసిన ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి నాలుగు నెలలు దాటిన నేటి వరకు రైతులకు చెల్లించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా 1168 కోట్లు రూపాయల బోనస్ డబ్బులను లక్షలాది మంది రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు. అలాగే రైతులు అష్ట కష్టాలు పడి మొక్కజొన్న, పత్తి పండిస్తే మార్కెట్లో దళారులు, వ్యాపారులు మద్దతు ధర కన్న అతి తక్కువధరకు కొనుగోలు చేసి నిండ ముంచుతున్నారన్నారు.ప్రభుత్వం మొక్కజొన్న, పత్తి, వరి కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వలన రైతు వద్ద అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన పంటలను దళారులు కొనుగోలు కేంద్రాల్లో తప్పుడు పద్ధతులలో విక్రయించి కోట్లు గడిస్తున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కావున తక్షణమే సకాలంలో రైతులకు పంటల దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మద్దతు ధరకన్న తక్కువకు కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని, యాసంగి వరిధాన్యం బోనస్ బకాయిలను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగతి మల్లికార్జున్, జి. రామారావు,మంద రవి,అరుణ్ నాయక్,సాగర్, ముక్కెర రామస్వామి, అశోక్, ఓదేలు, కుమారస్వామి, జగదీశ్వర్, కలకోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పానికి ప్రభుత్వం చేయూత

**-అన్ని జిల్లాలలో కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటు**

**- చెరువులో చేప పిల్లలు వదలిన మంత్రి వాకిటి**



**టీ మీడియా,అక్టోబర్ 25,హన్వాడ:** ఎదగాలని సంకల్పానికి ప్రభుత్వం చేయూతని అందిస్తూ ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీం బాద్ లోని హేమ సముద్రం దగ్గర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటుకు డి.పి.ఆర్. రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేనివిధంగా రూ 94 కోట్ల తో 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26 వేల చెరువుల్లో, రూ 29 కోట్ల తో రూ 10 కోట్ల రోయ్యలను 300 నీటి వనరుల్లో విడుస్తున్నామని చెప్పారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మత్స్య శాఖకు బడ్జెట్ పెంచాలని కోరడం జరిగిందని, మార్చి నెలలో కేటాయించే బడ్జెట్ మళ్లీ వచ్చే మార్చిలో కేటాయింపులు జరుగుతాయని,కాని మంత్రిగా కోరిన వెంటనే 123 కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు.రాష్ట్రం లో మత్స్య రంగం పై ఆధారపడ్డ 5 లక్షల మత్స్యకారులు,మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి,ఉపాధి కల్పించేలా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి వడ్లను కొని బియ్యం తయారుచేసి చౌక ధర దుకాణాల ద్వారా పేదలకు కుటుంబంలో ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేసిన విధం గానే చేపలను ఎండ బెట్టి పౌడర్ తయారీ చేసి పాఠశాలల పిల్లలకు ఆరోగ్యంగా ఉండేలా సరఫరాకు ఆలోచన చేసి అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.
గతంలో చిన్న సైజు చేపలు పంపిణీ చేసే వారని అన్నారు.పారదర్శకంగా చెరువు వద్ద చేపల సంఖ్య,ఖర్చు,మత్స్య సహకార సంఘం,ఎస్. ఐ పేర్లు,ఫోన్ నంబర్ లతో బోర్డ్ లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు,రొయ్యంపిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి 60 మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.



## దివ్యాంగుల పెట్రోల్ బంక్ భేష్

**ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**టీ మీడియా,అక్టోబర్ 25,రాజన్న సిరిసిల్ల :** ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ కొనియాడారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇన్చార్జి కలెక్టర్ ను పలువురు దివ్యాంగులు శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తమకు జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులో ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెట్రోల్ బంక్ ఎక్కడ ఉందని? ఎంత మందికి ఉపాధి లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.



## వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

**టీ మీడియా,అక్టోబర్ 25,వేములవాడ**
: వేములవాడ రూరల్ మండలం ఫజల్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు తన స్వంత వ్యవసాయ బావిలో పడి కీసరి అనిల్ అనే యువ రైతు మృతిచెందాడు. శుక్రవారం రాత్రి ఈ దుర్ఘటన జరగగా, శనివారం ఉదయం గ్రామస్తులు అతడి మృతదేహాన్ని బావి నుండి వెలికి తీశారు. వివరాల్లోకి వెళ్తే.. ఫజల్ నగర్కు చెందిన కీసరి అనిల్ శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఆయన బావిలో జారిపడినట్లు తెలుస్తోంది.రాత్రంతా బావిలో ఉండగా, శనివారం ఉదయం అనిల్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతకగా, బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గ్రామస్తులు కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు. యువ రైతు అనిల్ అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు అనిల్కు భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భర్త మృతితో భార్య, పిల్లలు గుండెలు పగిలేలా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలైన చిన్నారుల దీనగాథ స్థానికులను కలచివేసింది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబానికి అనిల్ మరణం తీరని లోటు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## చెంచు సామూహిక వివాహాలు హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**టీ మీడియా,అక్టోబర్ 25,అచ్చంపేట:** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం అచ్చంపేటలో పర్యటించనున్నారు. వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచు సామూహిక వివాహ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను చేపట్టామని అధికారులు వెల్లడించారు. పట్టణంలోని చంద్రారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నామని వనవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర ప్రెసిడెంట్ కాట్రాజ్ వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు ఉడుతనూరు లింగయ్య, ఉపాధ్యక్షులు గట్టు అశోక్ రెడ్డి, మహిళా ప్రముఖ గుర్రం శంకులత తెలిపారు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి**

**టీ మీడియా,అక్టోబర్ 25,మాగనూరు:** మండలంలో వరి ధాన్యం పండించే రైతులు దళారులను నమ్మి మోసపోదని మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉజ్జల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రాధా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు ఏ గ్రేడ్ వరి రకం 2389 రూపాయలు, బి గ్రేడ్ రకం 2369 రూపాయల ప్రకారం కొనుగోలు చేయడం మరి జరుగుతుందన్నారు. ధాన్యాన్ని ఆరపెట్టుకొని తీసుకురావాలన్నారు. ప్రతి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. కావున రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు.



## దైవ అనుగ్రహంతోనే సమగ్ర అభివృద్ధి

**మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**టీ మీడియా,అక్టోబర్ 25,మాగనూరు** :దైవ అనుగ్రహంతోనే సమగ్ర అభివృద్ధివుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో రూ 50 లక్షల ముడా నిధులతో నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణపు పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం కొండపై కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పురాతనమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఇటువంటి దేవాలయాలు ఎక్కడ ఉన్నా వాటిని అభివృద్ధి చేసుకుందామని ఆయన చెప్పారు.తదనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మైత్రి యాదయ్య, ఖాజా, మల్లు అనిల్ కుమార్ రెడ్డి, అనిల్, జున్ను సురేందర్, గోవింద్ యాదవ్, అలివేలు మంగమ్మ, మన్యం, వేంకటాచారి, కొండ నరేంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, లక్ష్మారెడ్డి, కురుమూర్తి, రఘు నాయక్, ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, ఇఓ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణి

**టీ మీడియా,అక్టోబర్ 25,వెల్దటూర్:**పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీ ప్రియ ఆధ్వర్యంలోమండలంలోని పైడిపల్లి గ్రామంలో 82 ఆవులు ఎద్లు153 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ ప్రియ మాట్లాడుతూ. ఉచిత వైద్యన్ని పశు యాజమానులు వినియోగించుకోని పశు వుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్శ్రీప్రియ, సిబ్బందికెసంధ్య ఎల్ఎస్ఎ, ఎనాగరాజువిఎ, కెనారాయణ ఒఎస్, రాంకుమార్ ఒఎస్, చంద్రయ్య ఓఎస్, ఎస్అంజి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కూన సంతోష్ ,గ్రామస్థులు చేపూరిజనార్ధన్, భూమక్క,శంకర్, పర్వతాలు,చిలుకయ్య, తిరుపతి,విజ్జగిరి, తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ**

**టీ మీడియా , అక్టోబర్ 25, అక్టోబర్ 25 ,అలంపూర్:**ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ అన్నారు. శనివారంఅలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వ్యక్తుల మధ్య తగాదాలు ఏర్పడినప్పుడు గొడవలు పడకుండా కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో ప్రతి ఒక్కరికి న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.18 సంవత్సరాలు నిండని చిన్నారులకు, ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, బాలికలకు బాల్యవివాహాలు చేయడం నేరమని, అలా చేసిన తల్లిదండ్రులు, వారికి సహకరించిన వారు కూడా శిక్షార్హులవుతారు అన్నారు.విద్యార్థులకు మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని, విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పారిన పడితే పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, న్యాయవాదులు నారాయణరెడ్డి, గజేంద్ర గౌడ్, మధు, అప్రోజ్, చైతన్య, పంచాయితీ కార్యదర్శి రవితేజ, ఏఈఓ నీలిమ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, రైతులు యువకులు పాల్గొన్నారు.



## నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా , అక్టోబర్ 25 ,వనపర్తి:**విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన గేదెల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీనిచ్చారు. గోపాల్పేట మండలం జయన్నతిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్ తో పూసల చెరువులో రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలకు చెందిన ఎనిమిది పాడి గేదెలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తిరుమలాపురం గ్రామంలోని పాడి గేదెలు మృతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం ఉదయం పరామర్శించారు.పాడి గేదెల మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. కరెంట్ షాక్ తో గేదెలు మృత్యువాత పడుతున్నాయని తెలిసి కూడా నిర్లక్ష్య వైఖరి వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎనిమిది గేదెలు మృతి చెందడంతో వాటి పిల్లలకు తల్లిపాలు లేక ఇబ్బంది పడుతున్నాయని దయచేసి ఇందుకు సంబంధించి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా మద్దుల కొల్ల మల్లయ్య కు రూ.18000, భాస్కర్ రెడ్డి కి రూ.6000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గ్రామంలో మురికి కాలువలు లేవని, విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, కొంకి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రం

**-అందుకున్న చర్లపల్లి గ్రామస్థురాలు**

**టీ మీడియా,అక్టోబర్25, ఎండపల్లి:**చర్లపల్లి గ్రామానికి చెందిన శేరె హేమలత అంగన్వాడీ సూపర్వైజర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ గా శనివారం మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాన్నిఅందుకున్నారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ.తనబాధ్యతనుసక్రమంగానిర్వహిస్తాననిఅంగన్వాడీ సెంటర్లల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుంట చూసుకుంటా నని తెలిపారు.హేమలత నియామకం పట్ల గ్రామస్థులు నాయకులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలుతెలిపారు.

## ప్రైవేట్ బస్సులను తనకి చేసిన ఎంవిఐ.



**టి మీడియా, అక్టోబర్ 25,భద్రాచలం:**భద్రాచలం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య భద్రాచలంలోని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను కాంటాక్ట్ క్యారేజ్ బస్సులను ఆకస్మికంగా తనకి చేయడం జరిగింది.పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధిస్తామని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా మరియు అధిక చార్జీలు వసూలు చేసినా,అలాంటి వాహనాలకు జరిమానా విధిస్తామని హెచ్చరించడం జరిగినది.ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎంవిఐ వెంట అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎస్ఐఆర్




**- తొలి దశలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లోనే!**

**టీ మీడియా , అక్టోబర్ 25,ఢిల్లీ బ్యూరో:** వచ్చే వారం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం 10 నుంచి 15 రాష్ట్రాలలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్?ఐఆర్?)ను చేపట్టనుందని తెలిసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను మొదటగా ప్రారంభిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల్లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కనుక ఈ రాష్ట్రాల్లో మొదటిగా ఎస్?ఐఆర్? చేపట్టే అవకాశం. వచ్చే వారం కేంద్ర ఎన్నికల సంఘం ఈ తొలి దశ ఎస్ఐఆర్‌పై ప్రకటన విడుదల చేయనున్నట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడినా లేదా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రక్షాళన ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ మలి దశలో ఉంటుందని వెల్లడించాయి. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులతో రెండు సార్లు కాన్ఫరెన్స్ నిర్వహించింది. మెజార్టీ రాష్ట్రాలలో చివరిసారిగా 2002-04 మధ్య ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టారు.

**అక్రమ వలసదారుల అరికట్టడమే లక్ష్యం**

ఇదిలా ఉండగా బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన కార్యక్రమం ముగిసింది. దాదాపు 7.42 కోట్ల ఓటర్లతో తుది జాబితా సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. ఓటర్ల జాబితాలను తమ వెబ్‌సైట్‌లలో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. నకిలీ ఓటర్లను తొలగించడమే లక్ష్యంగా ఈసీ ఈ ఎస్?ఐఆర్ చేపట్టింది. అంతేకాదు ఈ ప్రక్రియ ద్వారా విదేశీ అక్రమ వలసదారులను కూడా గుర్తించింది. బంగ్లాదేశ్, మయన్మార్‌తో సహా వివిధ రాష్ట్రాల్లో అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్య ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**ఏఐఏడీఎంకే మద్దతుదారుల పేర్లు తొలగించారు**

మరోవైపు ఎస్?ఐఆర్? ప్రక్రియ వచ్చే వారం తమిళనాడులో ప్రారంభమవుతుందని భారత ఎన్నికల సంఘం మద్రాసు హైకోర్టుకు తెలిపింది. అయితే చెన్నైలోని టి నగర్ నియోజకవర్గంలో 13,000 మంది ఏఐఏడీఎంకే మద్దతుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఓ మాజీ ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించారు. 1998లో నియోజకవర్గంలో 2,08,349 మంది ఓటర్లు ఉండగా, 2021లో ఓటర్ల సంఖ్య కేవలం 36,656 మాత్రమే పెరిగిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. జనాభా, ఓటర్ల జాబితాలోని ఓటర్ల సంఖ్య మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 13,000 మంది ఏఐఏడీఎంకే మద్దతుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని, మరణించిన వారి పేర్లను తొలగించలేదని ఆయన ఆరోపించారు.

**కేసును వచ్చే వారానికి వాయిదా**

ఈ విషయంపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పిటీషనర్? పేర్కొన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు టి నగర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను తిరిగి ధ్రువీకరించాలన్నారు. తప్పుడు చేరికలను తొలగించి తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఈసీని ఆదేశించాలని ఆయన న్యాయస్థానాన్ని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# ప్రమాదానికి ముందే

ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శివశంకర్ మద్యం తాగిన అంశం శవపరీక్ష నివేదిక వచ్చాక తెలుస్తుందని చెప్పారు.తాజాగా పోలీసులు తెలిపిన వివరాలతో, కర్నూలు బస్సు ప్రమాదం చుట్టూ నెలకొన్న అనుమానాలకు సమాధానం దొరికినట్లైంది. ప్రమాదానికి కారణం బైక్ స్కిడ్ అవడమేనని స్పష్టమైంది. శివశంకర్ ప్రాణాలు కోల్పోయిన విషాదం కుటుంబాన్ని కుదిపేసినా, పోలీసులు దర్యాప్తు ద్వారా ఘటన వెనుక నిజాలను బయటపెట్టారు.

# 'మొంథా' తుపాను వస్తోంది

**నిరంతరంగా అత్యవసర సేవలు**

అలాగే అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలని చంద్రబాబు ఆదేశించారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. అలాగే కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుపాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**తీర ప్రాంత విద్యా సంస్థలకు సెలవులు**

'మొంథా' తుపాను ముప్పుతో ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**బంగాళాఖాతంలో వాయుగుండం :** మరోవైపు ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ క్రమేపీ బలపడుతోంది. సోమవారం ఉదయానికి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తుపానుగా మారిన తర్వాత ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలపై ప్రభావం చూపిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం నడుమ తుపానుగా ఏర్పడుతుందని, విశాఖ నుంచి నెల్లూరు వరకూ తీరం వెంట కోస్తాంధ్రపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. తుపానుగా రూపాంతరం చెందాక, నెల్లూరు నుంచి కళింగపట్నం వరకూ తీర ప్రాంతంలో 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు.

**26న సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లాలి**

తుపాను కారణంగా ఈ నెల 27, 28, 29, తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజుల పాటు సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# న్యాయం అందరికీ సమానమే

**• లీగల్ ఎయిడ్ క్లినిక్‌ని ప్రారంభించిన జిల్లా న్యాయ సేవ అధికారి**

**నవతెలంగాణ -ఖమ్మం**

న్యాయం అందరికీ సమానమేనని, దాన్ని పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం ఖమ్మం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో లీగల్ క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజన వృద్ధుల కోసం న్యాయ సేవలు అందిస్తామని, ప్రతి శని, సోమవారాల్లో పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని, సీనియర్ సిటిజన్స్ సమస్యలు వారికి చెబితే రెవెన్యూ డివిజనల్ అధికారికి అందజేస్తారని తెలిపారు. అంతేకాక వృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన న్యాయ సహాయ కేంద్రం అని అన్నారు. ఆర్డీవో జీ.నరసింహారావు మాట్లాడుతూ వయోజన వృద్ధులకు సంబంధించి మెయింటెనెన్స్ మాత్రమే మా పరిధిలో ఉంటుందని, భూతగాదాలు, గిఫ్టు డేట్స్ మార్చమని వచ్చే దరఖాస్తులు కలెక్టర్ పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మహోన్నతమైనది

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**టీ మీడియా , అక్టోబర్ 25 ,వనపర్తి:** జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం మహోన్నతమైనదని, రక్తాన్ని దానధనం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని నిలపగలిగే శక్తి ఉందని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు వనపర్తి సీఐ కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై వేణుగోపాల్, చిన్నంబావి ఎస్సై జగన్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, ముగ్ధమ్, పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు 252 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేదప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం,ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్యమవుతుందన్నారు.



థలసేమియా,క్యాన్సర్, హిమోఫీలియా,రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి,ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్తదానం చేసి అటువంటి వారి ప్రాణాలను కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతీ 5 నెలలకొకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహవంతంగా మారుతుందని అన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ఎస్పీ ప్రశంషా పత్రం, పండ్లు పంపిణీ చేశారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా 252 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, సేకరించి రక్తాన్ని నిస్వార్థ ఆర్గనైజేషన్, డబ్ల్యూ ఎస్ ఓ హైదరాబాద్ సహకారంతో ఇండియన్ ప్రివేంట్యూ మెడిసిన్( ఐపీఎం ) నారాయణ గూడ హైదరాబాద్ బ్లడ్ బ్యాంకుకు అందజేస్తున్నామని తెలిపారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి, యువకులకు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజా సంఘాల నాయకులకు వనపర్తి జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది, విద్యార్థులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేలిన వందల ఫోన్లు

**- బస్సు ప్రమాద తీవ్రతకు ప్రధానకారణం**



**టి మీడియా, అక్టోబర్ 25,కర్నూలు:** ఏపీలోని కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురై 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. అయితే ఈ బస్సు దగ్ధానికి సంబంధించి కీలక విషయాలను ఫోరెన్సిక్? బృందాలు ప్రాథమికంగా గుర్తించాయి. ఈ బస్సు లగేజీ క్యాబిన్?లో తరలిస్తున్న వందల మొబైల్? ఫోన్లు పేలడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగి, భారీ ప్రాణ నష్టానికి దారి తీసిందని తెలిపారు. తొలుత బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగానే దాని ఆయిల్? ట్యాంక్? మూత ఊడిపడి, అందులోని పెట్రోల్? కారడం మొదలైందని చెప్పారు.అదే సమయంలో బస్సు కింది భాగంలో బైక్? ఇరుక్కుపోవడంతో, దాన్ని బస్సు కొంత దూరం ఈడ్చుకెళ్లిందని ఫోరెన్సిక్? బృందాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో నిప్పురవ్వలు చెలరేగడం, దానికి పెట్రోల్? తోడవడంతో మంటలు ప్రారంభమయ్యాయన్నారు. ఇవి ముందుగా లగేజీ క్యాబిన్?కు అంటుకున్నాయని, అందులోనే 400కు పైగా మొబైల్? ఫోన్లతో కూడిన పార్సిల్? ఉండటంతో అధిక వేడికి ఆ ఫోన్ల బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలిపోయాయని వివరించారు.ఆ మంటలు లగేజీ క్యాబిన్? పైభాగంలోని ప్రయాణికుల కంపార్ట్?మెంట్?కు వ్యాపించాయని వివరించారు. దీంతో లగేజీ క్యాబిన్?కు సరిగ్గా పైన ఉండే సీట్లలో, బెర్తుల్లో ఉన్న వారికి తప్పించుకునే సమయం లేకుండా పోయిందన్నారు. అందువల్లే బస్సు మొదటి భాగంలోని సీట్లు, బెర్తుల్లో ఉన్నవారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారని ఘటనా స్థలాన్ని, దగ్ధమైన బస్సును పరిశీలించిన ఫోరెన్సిక్? బృందాలు గుర్తించాయి.

**బ్యాటరీల పేలుడు వల్లే భారీ శబ్దం, దట్టమైన పొగ**

'లగేజీ క్యాబిన్?లోని ఫోన్ల బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలడం వల్లే భారీ శబ్దం వచ్చింది. దీంతో డ్రైవర్ బస్సును నిలిపి, అతని సీటు పక్కన ఉండే కిటికీ డోరు నుంచి దిగి వెనక వైపునకు వెళ్లి చూసి అక్కడి నుంచి పారిపోయాడు. అప్పటికే బస్సు దట్టమైన పొగ, మంటల్లో చిక్కుకుపోయింది. బస్సు లోపల చిక్కుకున్న ప్రయాణికులు తప్పించుకునేందుకు ప్రయత్నించినా, కుడివైపునున్న అత్యవసర ద్వారం తెరుచుకోకపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు.

**నిబంధనలకు విరుద్ధంగా మొబైల్స్? రవాణా**

ప్రయాణికుల వాహనాల్లో వారి వ్యక్తిగత లగేజీ తప్ప ఇతర సరకులేవీ రవాణా చేయకూడదు. కానీ ప్రైవేట్? ట్రావెల్స్? బస్సుల యాజమాన్యాలు మాత్రం ప్రయాణికుల వాహనాలను సరకు రవాణా కోసం వాడేస్తున్నాయి. వాటిని లగేజీ క్యాబిన్?లలో పెట్టేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాటికి మంటలు అంటుకోవడం వల్ల ప్రమాద తీవ్రత పెరుగుతూ వస్తోంది. కర్నూలు ఘటనలో కూడా ప్రమాద తీవ్రత పెరగడానికి మొబైల్? ఫోన్ల పేలుడే కారణమని ప్రాథమికంగా తేలింది. సాధారణంగా మొబైల్? ఫోన్ల పైభాగాన్ని ప్లాస్టిక్?తో, బ్యాటరీలు లిథియంతో తయారు చేస్తారు. ప్లాస్టిక్? క్షణాల్లో అంటుకుంటుంది. అలాగే లిథియం మంటల్లో చిక్కితే పేలిపోతుంది. అది తెలిసి కూడా ప్రయాణికుల వాహనాల్లో వీటిని రవాణా చేయడం అనేది ఇంత భారీ ప్రాణనష్టానికి ప్రధాన కారణం అయింది' అని ఫోరెన్సిక్? బృందాలు తేల్చాయి.

# కర్నూలు ఘటనతో అధికారుల అప్రమత్తం

**- ప్రైవేట్ ట్రావెల్స్, బస్సుల్లో విస్తృత తనిఖీలు**

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో:** కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో తెలంగాణ రవాణా శాఖ అప్రమత్తమైంది. ఎల్బీనగర్?లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్?ను సీజ్ చేసి, మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఈ ప్రైవేట్? ట్రావెల్స్? బస్సులు కనీస ఫిట్?నెస్? మెయిన్?టైన్? చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ మేరకు ప్రైవేటు బస్సులను వనస్థలిపురంలో అధికారులు తనిఖీలు చేశారు. బస్సు పరిమితికి మించి 10 -15 మంది ప్రయాణికులను ఎక్కించుకొని తిరుగుతున్న బస్టర్? ట్రావెల్స్? బస్సును సీజ్? చేశారు.

**అధికారుల హెచ్చరిక**

దాసరి ట్రావెల్స్?కు? చెందిన బస్సును చూసి అధికారులు అవాక్కయ్యారు. వారు చేపట్టిన తనిఖీలో బస్సు వెనుక భాగంలో తుప్పు పట్టి కనిపించడంతో కేసు నమోదు చేసి ప్రయాణికులను దింపేశారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని ప్రైవేటు బస్సు యాజమాన్యాలను అధికారులు హెచ్చరించారు.




**హైవేపై ఆర్టీఏ బృందాల తనిఖీలు**

అలాగే విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్? పరిధి గగన్? పహాడ్? వద్ద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్? బస్సులను తనిఖీ చేశారు. ఆ వాహనాల్లోని ఫైర్? సేఫ్టీ, మెడికల్? కిట్లను పరిశీలించారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్? బస్సులపై కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలోనే బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డు ప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు. ప్రైవేట్? ట్రావెల్స్? బస్సుల్లో వరుస ప్రమాదాలతో ప్రయాణికులు భయపడుతున్నారు. దీనిపై అధికారులు కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారు.

# యాదవ సదరు సమ్మేళన కి బొంగునూరి కిషోర్ రెడ్డికి ఆహ్వానం

**టీ మీడియా, అక్టోబర్ 25,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాండ్ లో జరగబోయే 16వ యాదవ సదరు సమ్మేళన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన నియోజకవర్గ సదర్ కమిటీ చైర్మన్ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో వారితో పాటు అధ్యక్షులు జి. జగదీష్ యాదవ్ సదర్ కమిటీ వైస్ చైర్మన్ జి. అంజలి యాదవ్ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ సదర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ ఆర్ సాదు యాదవ్ మిత్రులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా బెంగళూరు హైదరాబాద్ హైవే

**-నిత్యం ప్రమాదాలు -పేరుకుపోయిన ఇసుక మేటలు**

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో:** రహదారిపై సాఫీగా సాగాల్సిన ప్రయాణం ఈ మధ్య మరీ అధ్వానంగా తయారైంది. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్లే జాతీయరహదారి మృత్యుదారిగా మారుతున్నప్పటికీ జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు స్పందించడం లేదు. దాని నిర్వహణ అధ్వానంగా మారుతోంది.రోడ్డుపక్క మార్జిన్లలో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించడం లేదు. దీంతో ద్విచక్రవాహనాలు ఒక పక్కకు వెళ్తే ఇసుక వల్ల జారిపోతామని జాతీయ రహదారి మధ్యభాగంలో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు.

**ఎన్‌హెచ్‌ఏఐ నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు**

బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి-44ను 2010లో విస్తరించారు. ఐదేళ్లకోసారి కొత్త లేయర్ వేయాల్సి ఉన్నా అధికారులు, నిర్మాణ సంస్థ యజమానులు పనులు చేయట్లేదు. గుంతలు పడినప్పుడు మరమ్మతులు చేసి వదిలేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. రహదారి అధ్వాన పరిస్థితులకు వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం తోడవడంతో పలువురి ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి.

**19 మంది సజీవ దహనం**

తాజాగా కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 19 మంది సజీవ దహనమయ్యారు. తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో హైవేపై బైక్?ను ఢీకొట్టి బస్సు ప్రమాదానికి గురైంది.గతంలో 2013 అక్టోబరు 30న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పాలెం దగ్గర జబ్బార్ ట్రావెల్స్ బస్సు అతి వేగంతో ప్రయాణిస్తూ కారును ఓవర్‌టేక్ చేసే క్రమంలో కల్వర్టును ఢీకొట్టి అగ్నికి ఆహుతైంది. ఆ ఘటనలో బస్సు డీజిల్ ట్యాంకు లీకై అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో చిన్నారి సహా 45 మంది ప్రయాణికులు మరణించారు. ఏడుగురే బతికి బయటపడ్డారు. ఈ ఘటనలోనూ బస్సు తలుపులు తెరుచుకోకపోవడంతో అత్యధికులు మృతి చెందారు. ఆ తర్వాత మూడు రోజులకే దీపావళి పండుగ ఉండడం గమనార్హం.



**కొన్ని సంవత్సరాల క్రితం**

తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. కర్నూలు నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సులో బ్యాటరీ వద్ద మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ చిట్టి బోయిన్‌పల్లి వద్ద బస్సును నిలిపేశారు. వెంటనే ప్రయాణికులంతా వేగంగా కిందకు దిగారు. చూస్తుండగానే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులోని 16 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 2024 జనవరి 13న జోగులాంబ గద్వాల జిల్లా ఉమ్మడి ఇటిక్యాల మండల పరిధి బీచుపల్లి వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ఒకరు సజీవ దహనం అయ్యారు. డ్రైవర్ నిద్రమత్తు వల్ల బస్సు పక్కకు పడిపోయింది. మంటలు అంటుకుని కాలిపోయింది. తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో ప్రయాణికులందరూ మేల్కొని బయటకు వచ్చేయడంతో ప్రాణనష్టం తప్పింది. గుంతలమయమైన బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రయాణించేందుకు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్?హెచ్?ఐ అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మరో అల్పపీడనం

**- మూడు రోజులపాటు భారీ వర్షాలు!**

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో:** ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగిన తీవ్ర అల్పపీడనం ఉదయం అదే ప్రాంతంలో వాయుగుండంగా బలపడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి రేపు తీవ్రవాయుగుండంగానూ ,తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఇదే కాకుండా దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం సూచించింది.

**తీవ్ర తుపానుగా మారే అవకాశం**

నైరుతి బంగాళాఖాతం దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. ఈ తుపాను వాయువ్యదిశలో కదిలి మరింత బలపడి 28 అక్టోబర్ ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. కాకినాడకు సమీపంలో 28న సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారి తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు చెప్పింది.

గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు : ఈ తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తెలంగాణలో మూడు రోజుల పాటు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయంది. 26, 27, 28 తేదీల్లో ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.



**పగలు చల్లగా, రాత్రి ఉక్కపోతగా**

తెలంగాణలో పగటిపూట శీతల వాతావరణం కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు ఉన్నట్టుండి సాధారణం కన్నా 2 నుంచి 4.8 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోతున్నాయి. శుక్రవారం మహబూబ్‌నగర్‌లో పగటిపూట ఉష్ణోగ్రత సాధారణం కన్నా 4.8 డిగ్రీలు తగ్గి 27 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయింది. నల్గొండలో 3.9, హైదరాబాద్‌లో 3.7, హనుమకొండలో 3.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు

# కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ రాత్రి నడిపే బస్సులు లేవు.

- మొత్తం బస్సుల సంఖ్య : 221

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో:**కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రాథమిక సమాచారం గోఐబిబోలో కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వార తెలుస్తుంది.బస్సులు అనేక నగరాల్లో అనేక మార్గాల్లో తిరుగుతాయి, మీరు కోరుకున్న గమ్యస్థానానికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి.

సేవలందిస్తున్న ప్రాంతాలు

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్రబస్సు సౌకర్యాలు

**కావేరీ ట్రావెల్స్ గురించి ప్రశ్నలు**

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎన్ని మార్గాలను కవర్ చేస్తుంది?**

ఎ. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ దాదాపు 866 మార్గాలను కవర్ చేస్తుంది.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అందించే అగ్ర బస్సు సౌకర్యాలు ఏమిటి?**

– కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అందించే టాప్ బస్సు సౌకర్యాలు, వాటర్ బాటిల్, హ్యాండ్ శానిటైజర్లు అందించబడ్డాయి, సినిమా, వెయిటింగ్ లాంజ్, సీసీటీవీఎం,–టికెట్, దిండు, డీప్ క్లీన్ చేసిన బస్సులు, దుప్పట్లు, బెడ్ షీట్, మాస్కులతో సిబ్బంది, మ్యాగజైన్ పౌచ్, వాటర్ డిస్పెన్సర్, దుప్పట్లు లేవు, రీడింగ్ లైట్, లెగ్ రెస్ట్, అత్యవసర కాంటాక్ట్ నంబర్, వ్యక్తిగత టీవీ, కెప్టెన్ సీటు, రెగ్యులర్ ఉష్ణోగ్రత తనిఖీలు, ఛార్జర్ కోసంయూ స్ బి పోర్ట్,వైఫై , ఛార్జింగ్ పాయింట్, థర్మల్ స్కానర్, డిస్పోజబుల్ సీట్ కవర్లు మొదలైనవి.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ సేవలందించే అగ్ర మార్గాలు ఏమిటి?**

ఎ. కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ అందించే అగ్ర మార్గాలు మొదలైనవి.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రస్తుతం ఏ రకమైన బస్సులను నడుపుతోంది?**

ప్రస్తుతం కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎ / సి వోల్వో %దీ11క్మ% మల్టీ–యాక్సిల్ స్లీపర్ (2ం1), నాన్ఎ / సి సీటర్ / స్లీపర్ (2ం1), బెంజ్ ఎ / సి స్లీపర్ (2ం1), వోల్వో మల్టీ–యాక్సిల్ఎ / సి సెమీ స్లీపర్ (2ం2), వోల్వోఎ / సి సీటర్ (2ం2),ఎ / సి స్లీపర్ (2ం1), నాన్ ఎ / సి సీటర్ పుష్ బ్యాక్ (2ం1), వోల్వో మల్టీ–యాక్సిల్ %క్మీ%–షిఫ్ట్ %దీ11క్మ% సెమీ స్లీపర్ (2ం2), నాన్ ఎ / సి సీటర్ / స్లీపర్ 2ం1,ఎ / సి క్లాసీ సీటర్ (2ం2), ఎ / సి సీటర్ / స్లీపర్ (2ం1), వోల్వో మల్టీ–యాక్సిల్ఎ / సి స్లీపర్ (2ం1), వోల్వో మల్టీ–యాక్సిల్ ఎ / సి స్లీపర్ %క్మీ%–షిఫ్ట్ %దీ11క్మ% (2ం1), నాన్ఎ / సి సీటర్ / స్లీపర్ (2ం1), నాన్ ఎ / సి సీటర్ 2ం2, నాన్ఎ / సి

ఎ. మేదరమెట్ల నుండి గుంటూరు బస్సు సర్వీస్ కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ కవర్ చేసే అతి తక్కువ మార్గం.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ కవర్ చేసిన అతి పొడవైన మార్గం ఏది?**

ఎ. హైదరాబాద్ నుండి భువనేశ్వర్ బస్సు సర్వీస్ కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ కవర్ చేసే అతి పొడవైన మార్గం.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ నడుపుతున్న మొత్తం నైట్ సర్వీస్ బస్సుల సంఖ్య ఎన్ని?**




ఎ. కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ రాత్రిపూట నడిపే బస్సులు లేవు.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ రోజువారీగా కవర్ చేసే మొత్తం రూట్ల సంఖ్య ఎంత?**

ఎ. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ రోజువారీగా 866 మార్గాలను (సుమారుగా) కవర్ చేస్తుంది.

**ప్ర. కావేరీ టూర్స్ అండ్ ట్రావెల్స్ కు ఎన్ని బస్సులు ఉన్నాయి?**

ఎ. కావేరి టూర్స్ అండ్ ట్రావెల్స్ 221 కి పైగా బస్సులను కలిగి ఉంది.

## శ్రీ విజయ గణపతి దేవాలయం



**-పుట్టలో పాలు పోసిన భక్తులు**

**టీ మీడియా, అక్టోబర్ 25, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీవిజయగణపతి దేవాలయంలో శనివారం నాగుల చవితి సందర్భంగా ఉదయం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పురోహితులు సతీష్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగుల చవితి విశిష్టతను వివరించారు.కార్తిక మాసం మొదలుకొని నాల్గవ రోజున వచ్చే ఈ చవితి రోజున నాగదోషం, కుజదోషం ఉన్నవారు పూజలు చేస్తే సంతానం,కళ్యాణ ప్రాప్తం కలుగుతుందని తెలిపారు.అలాగే వచ్చే కార్తిక పౌర్ణమి రోజున ఆలయంలో నిర్వహించే పూజలో మహిళల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి: కేవీపీఎస్



**టీ మీడియా, అక్టోబర్ 25 ,రాజోలి:**రాజోలి మండల కేంద్రంలో ఆధార్ కార్డ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం కెవిపిఎస్ ఆధ్వర్యంలోరాజోలి తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అల్లంపూర్ తాలూకాలోని అత్యధిక జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయతీ రాజోలి గ్రామమని, ఈ రాజోలి మండల కేంద్రం నుంచి పరుగు రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ కు మరియు కర్ణాటక రాష్ట్రాలకు నిత్యము రాకపోకలు ఉన్నాయని అన్నారు. అటువంటి రాజోలి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. పిల్లలు రైతులు విద్యార్థులు ఆధార్ కార్డు కొరకు దిగాలంటే పరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కర్నూలుకు మరియు బెలగల్ మండలాలకు వెళ్లి దిగుతున్నారని, రెండు మూడు రోజులు చార్జీలు పెట్టుకొని వందలు ఖర్చు చేసి వేలకు వేలకు అడుగుతున్నారని అన్నారు.రాజోలి మండల కేంద్రంలో 11 గ్రామాలకు ఆధార బిందువైనటువంటి రాజోలు గ్రామానికి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆధార్ కేంద్రం లేనందువల్ల రైతులు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇట్టి విషయమై పై అధికారులు స్పందించి తక్షణమే ఆధార్ కేంద్రము ఏర్పాటు చేయాలని లేనియెడల జిల్లా కలెక్టర్ ముందు రాజోలి మండలం గ్రామాల అందరూ కలిసి ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నారని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు తుమ్మిల కెవిపిఎస్ గ్రామ అధ్యక్షుడు సుధాకర్ నరసింహులు రైతులు పాల్గొన్నారు అనంతరం తహసిల్దార్ రామ్మోహన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## నేడే శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ



**మంగళవారం ఉద్దల మహోత్సవం**

**టీ మీడియా, అక్టోబర్ 25 ,ఆత్మకూరు:** కురుమూర్తి బ్రహ్మోత్సవాలలో అలంకార మహోత్సవం ఒక ముఖ్య ఘట్టం స్వామివారిని బంగారు అభణాలతో అలంకరిస్తారు. ఈ బంగారు ఆభరణాలను 15వ శతాబ్దంలో రాజా సోమ్ భూపాల్ తయారు చేయించారు. అమరచింత సంస్థానాధిసులైన ముక్కెర వంశస్థులు తయారు చేయించిన బంగారు ఆభరణాలను స్వామివారికి అలంకరించడం ఈ ఉత్సవం యొక్క ప్రత్యేకత.

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం. చిన్న చింతకుంట మండలం అమ్మపురం గ్రామంలోకాంచన గుహలో కురుమూర్తి స్వామిగా వెలిసిన స్వామివారు ఆదివారం మధ్యాహ్నం. అమరచింత నుండి పట్టు వస్త్రాలను. ఆత్మకూరు ఎస్బిఐ బ్యాంకు నుండి స్వామి వారి ఆభరణాలను ప్రత్యేక పూజలు నిర్వహించి. ఘనంగా కురుమూర్తికి తరలిస్తారు.. ఇందులో భాగంగా కొత్తపల్లి.దుప్పల్లి. అమ్మపురంలోని రాజా సొంభూపాల్ నివాసంలో ఆభరణాలకు. వస్త్రాలకు పూజలు నిర్వహించి కురుమూర్తి లో వెలసిన స్వామివారికి అలంకరిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు రాజకీయ నాయకులు కురుమూర్తి స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



**టీ మీడియా, అక్టోబర్ 25, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొక్కల గుట్ట సమీపంలోని సర్వీస్ రోడ్డులో భర్త, భార్య,కూతురు ముగ్గురు స్కూటీ పై ప్రయాణిస్తుండగా ఆర్టీసీ బస్సు వెనుక భాగంలో ఢీకొట్టడంతో ఉప్పట్ల కవిత అనే మహిళ కింద పడిపోయి కొంత దూరం బస్సు ఈడ్చుకుంటూ పోయింది.దారిన వెళ్లే వారు 108 అంబులెన్స్ 100 కు ఫోన్ చేసి తెలపడంతో అంబులెన్స్ లో మెడి లైఫ్ హాస్పిటల్ లో చేర్పించారు.భర్త కూతురుకి చిన్న గాయాలయ్యాయి, భార్య పరిస్థితి బాగా లేనందున మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తీసుకు వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిందని మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి నా భార్య మృతికి కారణమైన వ్యక్తి ఆర్టీసీ డ్రైవర్ తాండ్ర మహేష్ గౌడ్ అని మృతురాలి భర్త ఫిర్యాదు చేయగా ఆర్కెపి ఎస్సై జి.రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మత్స్యసోసైటీ సభ్యత్వాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వధువరులకు అశ్వీర్వాదం**

**టీ మీడియా, అక్టోబర్ 25, సింగరేణి (కారేపల్లి ):** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ శనివారం కారేపల్లి మండలంలో పర్యటించారు. గేటుకారేపల్లిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మత్స్య సహకార సంఘంలో నూతన సభ్యత్వాల చేర్పింపు కార్యక్రమంలో పాల్గన్న ఎమ్మెల్యే సంఘంలో నూతన సభ్యులకు సభ్యత్వాలను అందజేశారు. ఈసందర్బంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సహకార సంఘాల ద్వారా లబ్ధిదారులకు సబ్సీడీలు అందిస్తుందన్నారు. సంఘాలను ఐక్యతతో నడిపించుకుంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతితో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్లుగా కొత్త రేషన్ కార్డు జారీ చేయక పోవటంతో అనేక ప్రభుత్వ పథకాలు పేదలు దూరమైనారన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని కొత్తరేషన్ కార్డులను అందించామన్నారు. అనంతరం మేకలతండా లో కాంగ్రెస్ కార్యకర్త భూక్య గణేష్%–%సరిత వివాహకార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మత్స్య సహకార శాఖ ఏడీ శివప్రసాద్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రతిష్టను దిగజారుస్తున్న మోడీ

**బీసీ బిల్లుకు కేంద్రమే అడ్డు**

**చీమలపాడులో మద్దెల నరసయ్య వర్ధంతి**

**టీ మీడియా, అక్టోబర్ 25, సింగరేణి (కారేపల్లి) :** ప్రపంచదేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయుధాలు, టారిఫ్లతో అధిపత్యం కోసం ఆరాట పడుతున్న దానిని వ్యతిరేకించాల్సిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహిస్తూ దేశ ప్రతిష్టతను దిగజార్చుతున్నాడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం చీమలపాడులో సీనియర్ నాయకులు మద్దెల నర్సయ్య 20 వ వర్ధంతి నిర్వహించారు. నర్సయ్య స్తూపం వద్ద సీనియర్ నాయకులు మద్దెల నాగయ్య పతాకాన్ని అవిష్కరించారు. ఈసందర్బంగా జరిగిన కార్యక్రమంలో కే.నరేంద్ర మాట్లాడుతూ భారతదేశం పై 50 శాతం పన్నులు విధించిన ప్రధాని మాట్లాడకుండా మోడీ మౌనం వహించడం, ఆసియా సదస్సుకి వెళ్లకపోవడం స్వాతంత్ర భారతదేశానికే అవమానకరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ బిల్లుకు మోకాలడ్డుతుందని విమర్శించారు. బీసీ బిల్లు పేరుతో స్థానిక ఎన్నికలు జరపక పోవటంతో స్థానిక పాలన, అభివృద్ధి కుంటుపడిరదన్నారు. చీమలపాడు ప్రాంతంలో అమరజీవి మద్దెల నర్సయ్య పోడు పోరాటాలు, ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలలో పిడి యాక్ట్ ని సైతం ఎదుర్కొని జైలు జీవితం అనుభవించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ధరావత్ వినోద్ కుమార్, నాయకులు సురభాక సర్వయ్య, మన్నెం బ్రహ్మయ్య, రాచబంటి పుల్లయ్య, పోతురాజు చంద్రావు, శేరు వెంకటేశ్వర్లు, ఎస్కె.చిన్న సైదులు, గోకినపల్లి భారత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# స్లీపర్ బస్సు రిజిస్ట్రేషన్ నిబంధనలు

**-నాలుగు అత్యవసర నిష్క్రమణలు ఉండాలి**

**టి మీడియా, అక్టోబర్ 25, హైదరాబాద్ బ్యూరో:** స్లీపర్ బస్సు రిజిస్ట్రేషన్ కోసం ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్ 119 మరియు సెంట్రల్ మోటార్ వెహికల్ నిబంధనలప్రకారం నిర్దిష్ట భద్రత మరియు నిర్మాణ మార్గదర్శకాలను పాటించడం అవసరం . లేఅవుట్ మరియు కొలతలకు రిజిస్ట్రేషన్ ఆమోదం పొందడం, బస్సులో నాలుగు అత్యవసర నిష్క్రమణలను అమర్చడం, అగ్నిమాపక యంత్రాలను కలిగి ఉండటం, సరైన బెర్త్ కొలతలు (కనీసం 1800 మిమీ పొడవు, 600 మిమీ వెడల్పు) నిర్ధారించడం మరియు ఎయిర్ కండిషనింగ్ తప్పనిసరి చేయడం వంటిముఖ్యమైన మార్గదర్శకాలు ఉన్నాయి . నమోదు మరియు ఆమోదం

**శరీర కోడ్**

స్లీపర్ కోచ్లు బస్ బాడీ కోడ్ యొక్క టైప్ %క్మీఎ%కింద వర్గీకరించబడ్డాయి .

**లేఅవుట్ మరియు కొలతలు**

**బస్సు యొక్క మొత్తం** కొలతలు (ఎత్తు, వెడల్పు మరియు పొడవు) మరియు బెర్తుల అంతర్గత లేఅవుట్ కోసం మీరు రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి అనుమతి పొందాలి.

తయారీదారు ఆమోదం: తయారీదారులు స్లీపర్ కోచ్ల కోసం నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలి, వాటిలోఎ ఐ ఎస్ –119 కూడా ఉంది, ఇది నిర్మాణానికి సాంకేతిక అవసరాలను వివరిస్తుంది.

**భద్రతా లక్షణాలు**

అత్యవసర నిష్క్రమణలు: కనీసం నాలుగు అత్యవసర నిష్క్రమణలు తప్పనిసరి.

అగ్ని భద్రత: బస్సులో అగ్నిమాపక పరికరాలు ఉండాలి.

**బెర్త్ భద్రత**

బెర్తులు 300 కిలోల భారాన్ని తట్టుకోగలగాలి. కుషన్లను అగ్ని నిరోధక పదార్థంతో తయారు చేయాలి. భద్రతా కారిడార్లు: వీటిని స్పష్టంగా ఉంచాలి మరియు ప్రయాణీకులను తీసుకెళ్లడానికి ఉపయోగించకూడదు.

అగ్ని నిరోధక పదార్థాలు: అన్ని పదార్థాలు, ముఖ్యంగా దిండ్లు మరియు కుషన్లు, అగ్ని నిరోధకంగా ఉండాలి.

**సుత్తులు:** అత్యవసర పరిస్థితుల్లో బస్సుల కిటికీలను పగలగొట్టడానికి సుత్తులను అమర్చాలి. బెర్త్ మరియు ఇంటీరియర్ స్పెసిఫికేషన్లుబెర్త్ కొలతలు

పొడవు: కనీసం 1800 మి.మీ. వెడల్పు: 1%ఇ%2 లేఅవుట్ కు కనీసం 600 మి.మీమరియు 1%ఇ%1 లేఅవుట్ కు 560–750 మి.మీ. కుషన్ మందం: కనీసం 75 మి.మీ.

**అనుమతులు:**

దిగువ బెర్త్ నుండి ఎగువ బెర్త్: ఎ సి ఎక్స్ కోచ్లకు గ్యాంగ్వే వద్ద కనీసం 800 మి.మీ మరియు ప్రక్కన 600 మి.మీ. పై బెర్త్ నుండి పైకప్పు వరకు: కోచ్లకు గ్యాంగ్వే వద్ద కనీసం 800 మి.మీ మరియు ప్రక్కన 500 మి.మీ. ఎయిర్ కండిషనింగ్ రాత్రి ప్రయాణ సమయంలో ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి స్లీపర్ కోచ్లకు ఎయిర్ కండిషనర్ల అమరిక తప్పనిసరి.



**ఇతర అవసరాలు**

లైసెన్సింగ్ మరియు అనుమతులు: బస్సును దాని ఉద్దేశించిన సేవ కోసం నడపడానికి అవసరమైన అన్ని లైసెన్సులు మరియు అనుమతులు పొందారని నిర్ధారించుకోండి. జీఎస్టిఐఎన్: యజమానిజి ఎస్ టి కింద నమోదు చేసుకున్నట్లయితే, వారు తప్పనిసరిగా వారి జి ఎస్ టి వివరాలను అందించాలి. లేకపోతే, వారు జి ఎస్ టికి బాధ్యత వహించరని పేర్కొంటూ ఒక ప్రకటనను అందించాలి.

డ్రైవర్ మరియు అటెండెంట్ వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ మరియు అటెండర్ వివరాలు వంటి సమాచారం అవసరం అవుతుంది.



## రక్తదానం చేసిన యువకులు

**టీ మీడియా, అక్టోబర్ 25, ఆత్మకూర్:**పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆత్మకూర్ మండలానికి చెందిన సుమారు 20 మంది యువకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పై యువకులనందరిని అభినందిస్తూ వారికి ప్రశంస పత్రాన్ని అందగేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ లను వనపర్తి జిల్లా ఎస్పీ గారు శాలువా కప్పి సన్మానించడం చేశారు.



## 25వ సారి రక్తదానం చేసిన కమలాకర్ గౌడ్

**టీ మీడియా, అక్టోబర్ 25 ,అమరచింత:**వనపర్తి జిల్లా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్బంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిర%శి%లో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కమలాకర్ గౌడ్ 25 వసారి రక్తదానం చేసి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ చేతులచే సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ, శివకుమార్ అమరచింత ఎస్సై స్వాతి పాల్గొన్నారు.



## మంత్రి ని జాతరకు ఆహ్వానించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, అక్టోబర్ 25 ,చిన్నచింతకుంట:** హైదరాబాద్ లో దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని కలసి శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కురుమూర్తి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రిక అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గౌని. గోవర్ధన్ రెడ్డి , ఈవో , ఆలయ అర్చకులు మరియు పాలకమండలి సభ్యులు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకారం అందజేయాలని మంత్రి ని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్ , సానుకూలంగా స్పందించిన దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ.

## బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భీమా మృతి

**మాజీ ఎమ్మెల్యే నివాళి**

**టీ మీడియా అక్టోబర్ , 25,కామేపల్లి** :మండలంలోని గోవింద్రాల గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షులు భూక్య బీమా(40) శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యం తో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బీమా మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, నివాళులు అర్పించారు.



# వర్షాలతో రైతులు ఉక్కిరి బిక్కిరి..

**టీ మీడియా, అక్టోబర్ 25, ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం వర్షం పడటంతో రైతుల ధాన్యం తడిసింది. గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా వర్షాలు పడుతుండటంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రస్తుత వానాకాలం వరి పంటలు కోతకు వచ్చాయి. దీంతో వడ్లను ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రోడ్లు, మైదాన ప్రాంతాలలో పోసుకొని తేమశాతం కోసం ఆరబెడుతున్నారు. ఈ సమయంలో తుఫాన్ వల్ల వస్తున్న వర్షాలు రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.గత మూడు రోజులుగా మధ్యాహ్నం వేళ రైతులు వింత పరిస్థితులను అనుభవిస్తున్నారు. ఎండల తీవ్రత ఉండటంతో వడ్లను ఆరబెడుతున్నారు. ఈ క్రమంలో ఒకసారి గా వాతావరణం లో మార్పులు వచ్చి వర్షం పడుతుంది. ఐదు పది నిమిషాలు వర్షం టపటపామని పడి వెళ్లిపోతుంది. దీంతో ఆరబెట్టిన వడ్లు తడుస్తున్నాయి. ఎండ కాస్తుందని ఆరబెడితే ఒక్కసారిగా వస్తున్న వర్షం వల్ల వడ్లు తడిసిపోతున్నాయి.ఈ పరిస్థితి మూడు రోజులుగా ఏర్పడుతుండడంతో రైతులను అయోమయానికి గురవుతున్నారు. ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శనివారం ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో వర్షం పడి ధాన్యం తడిసింది. ధాన్యం కుప్పల మీద పాలిథిన్ కవర్లు కట్టే సమయం కూడా దొరకకుండా వర్షం పడటం వల్ల పలువురు రైతుల వడ్లు తడిసాయి.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**టీ మీడియా, అక్టోబర్ 25, చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గంగిశెట్టి మధుర మ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 62 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయులు పీ లక్ష్మణరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలకు ప్లేట్లు ఉపయోగపడతాయని, అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేసి వారికి ప్రోత్సాహంగా బహుమతి అందజేస్తామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు శంకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, కవిత, షర్మిల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## యాదవుల సంస్కృతిక ప్రతీక సదర్

**-బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**

**టీ మీడియా, అక్టోబర్ 25,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో నిన్న సాయంత్రం శ్రీ కృష్ణ యాదవ సంఘం వారు నిర్వహించిన సదర్ ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికున్న ప్రేమానురాగాలను, వారి జీవన విధానానికి ఉన్న సంబంధానికి సూచనగా, దీపావళి పండుగ భాగంగా యాదవుల అంగరంగ వైభవంగ ప్రధాన ఉత్సవంగా నిర్వహించుకునే సదర్ పండగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మురళి యాదవ్, కృష్ణా రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# తప్పిన పెను ప్రమాదం..

**-స్కూల్ బస్సుపై తెగిపడిన విద్యుత్ తీగ..**

**టి మీడియా, అక్టోబర్ 25,సదాశివపేట :**కర్నూలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద దానికి గుర్తై 20 మంది ప్రయాణికులు మరణించిన ఘటన మరువక ముందే తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో మరో ఘటన వెలుగు చూసింది. సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సుకి పెను ప్రమాదం తప్పింది. స్థానికంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు.. విద్యార్థులను ఎక్కించుకునేందుకు పట్టణానికి వచ్చింది. విద్యార్థులను తీసుకొని స్కూల్కు వెళ్లేందుకు బయల్దేరింది. మార్గ మధ్యలో ఒక విద్యుత్ తీగ తెగి విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సుపై పడింది.గమనించిన బస్సు డ్రైవర్ అప్రమత్తమై వెంటనే బస్సును పక్కకు ఆపేశాడు. బస్సులోంచి విద్యార్థులనంతా కిందకు దించాడు. గమనించిన స్థానికులు కూడా డ్రైవర్కు సహాయం చేసి విద్యార్థులను బస్సుకు దూరంగా తీసుకెళ్లారు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేసి బస్సుపై పడిన కరెంటు వైర్ను తొలగించారు.మరోవైపు విద్యుత్ తీగలు బస్సుపై తెగిపడని దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యారు. దీంతో ఈప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఇదిలా ఉండగా విద్యుత్ తీగలు బస్సులో తెగిపడడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గడ్డి మందు తాగి ఆత్మహత్య



**టీ మీడియా, అక్టోబర్ 25 , గోదావరిఖని :** గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన గంధం రాంకీ (29) అనే యువకుడు తన భార్య కాపురానికి రావడం లేదనే మనస్థాపంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు . గోదావరిఖని–1టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. గత రెండు సంవత్సరాల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తి రాంకీ భార్య పుట్టింటికి వెళ్లింది.ఒంటరితనం భరించలేక రామ్ కి ఈ నెల 20న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు కాగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని–1టౌన్ ఎస్ఐ రాజయ్య తెలిపారు.

# సైబర్ సెక్యూరిటీ పై వర్క్ షాప్

**టీ మీడియా, అక్టోబర్ 25 ,పెద్దపల్లి :** పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ లో గల మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటునిర్వహించనున్న సైబర్ సెక్యూరిటీ వర్క్ షాప్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపిడ్ స్కిల్ సంస్థ రిసోర్స్ పర్సన్ అమన్ ఎలుగం మాట్లాడుతూ.. కళాశాలలో అత్యున్నతమైన సౌకర్యాలు కల్పించినట్లు కొనియాడారు.ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్ల భవిష్యత్ చాలా అత్యున్నతంగా ఉంటుందని చెప్పారు. ఇందులో భాగంగా కళాశాల చైర్మన్ ఏ నవీన్ కుమార్, డైరెక్టర్ నవత మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలకు, మండలాల వారికి ప్రయోజనకరంగా ఉండేలా కళాశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత వాసులకు అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పీ పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కే వెంకటేశ్వర్లు, డాక్టర్ వీ శ్రీధర్, అనిల్, శశికాంత్, రమ్య, వినోద, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

